# వజ్ర సంకల్పం

## తెలంగాణ దీర్ఘ కవిత



చీపెల్లి బాపు

# వజ్ర సంకల్పం

## తెలంగాణ దీర్ఘ కవిత

చీపెల్లి బాపు

తెలంగాణ రచయితల వేదిక
ఆదిలాబాద్ (తూర్పు )జిల్లా

# VAJRA SANKALPAM

*A Long Poem on Telangana*

BY CHEEPELLY BAPU

First Edition : May, 2013

Copies : 1000

© Cheepelly Bapu

**Published by** :

Telangana Rachayithala Vedika

**Copies available at** :

Smt. Bharathi Bapu Cheepelly

H.No. 12-01,Shyam Nagar

Post : Srirampur,

Mandal : Mancherial.

Dist : Adilabad (A.P.)-504303

Cell : 9849863034

9391902310

cheepellybapu@gmail.com

*and*

All reputed book houses

Rs. **50/-**

**Cover Design** : **D. Srinivas**

Printing : **VISUAL GRAPHIX, HYD., CELL : 9391107902**

Composed at : ***SRINU GRAPHICS, MANCHERIAL***.

Mancherial- 504208.

# కృతజ్ఞతలు

నాకు జన్మనిచ్చిన జననీజనుకులకు

తోబుట్టువులకు

గురువులకు

ముందు మాటలను అందించిన

ప్రముఖ కవులకు

అత్తమామలకు

బందు మిత్రులకు

నా శ్రీమతి మరియు పిల్లలకు

పుస్తక ముద్రణకు హార్ధిక మరియు ఆర్థిక

అండదండలందించిన

తెలంగాణ వాదులకు

డి.టి.పి, ముద్రణ, కవర్‌పేజీ డిజైన్

చేసిన గ్రాఫిక్స్ వారికి

కృతజ్ఞతలు...

# వజ్ర సంకల్పం

అమ్మ నేల తల్లి
నీకు వేల వందనాలు
నీ పవిత్ర మట్టివాసన
ఆయుష్షు నిచ్చే జీవ చేతన !

అమ్మ తెలంగాణమా
నీ చరిత్రను ఆలకిస్తాను
ఉప్పెనల సాగే ఉద్యమ గీతాలను
నే గానం చేస్తాను

గోదావరి జలధారలు
వడివడిగా సాగిన చోట
నీ పాదముద్రలను అన్వేషిస్తూ
పథికుడనై సాగిపోతాను !

అమ్మ మా మాగాణి
నీవు చల్లిన పుప్పొడులు
పైరగాలు లై
వీస్తున్నాయి

నీవు చల్లిన
విత్తనాలు
తంగేడు పూలై
విరిశాయి

ప్రాణహిత పోటెత్తిన ప్రవాహం
పెన్‌గంగ, వార్ధా నడిచిన దీర్ఘయాత్ర
నదీ మా తల్లులు మీరు
బతుకు నిచ్చిన కల్పవల్లులు !

శాతవాహన, చాళుక్య
కాకతీయాది రాజులు
పాలకులై ప్రజల మెప్పు
పొందిన బహూశూరులు

సముద్ర నీటిని ఏ మూల నుంచి
రుచి చూసిన ఉప్పుగా ఉన్నట్లు
ఆ రోజుల్లో అసమానత
సమాజంలో సాధారణం !

నడుముకు చీపురు
మెడలో మట్టిముంత
వారి విజయం
ధర్మపక్షం !

పీడిత జనమే
కావచ్చు
ఆత్మాభిమానం
వారికి ఆభరణం

ఆకలి, అవిద్య
అవమానా లెక్కువే కావచ్చు
ఈ సమాజానికి
వారే చక్రాలు !

ఉత్పత్తి కులాల మీద
కుల నేరం మోపిన జాతిని
నిమ్న కులాలెప్పటికి
సహించలేవనేది సత్యం !

ఊరి బయటి గుడిసెలను
దూరం చూసే
కలదొంతరాల సమాజం
ఎప్పటికైన కూలిపోక తప్పదు

ఉద్యమ పిలుపును గౌరవించి
దండులా కదిలేది
ఊపిరీలూదేది
అట్టడుగు జనమే !

బానిసత్వం మానవుని
ఆత్మగౌరవాన్ని ద్వంసం చేస్తే
చైతన్యం ప్రజాదీప్తినిచ్చి
ఫాసిజపు వేళ్ళను పీకి పారేసింది

అమానుష దౌర్జన్య కాండతో
ఆదివాసి జాతిని అంతం చేసే కుట్రలో
ప్రజలను ఏడ్పించిన
అపకీర్తి నిజాం ప్రభుత్వానిది !

భూమి, భుక్తి, విముక్తి కోసం
వీర తెలంగాణ విప్లవ పోరాటం
ప్రపంచ చరిత్ర వాకిట్లో
గాయపడిన రక్తపు పేజీల పుస్తకం !

ఆహా! ఏమి ఆ భయకంపిత ఘోరం !
తలలను మండే పొయ్యిలోకి నెట్టడం
మానప్రాణాల్లో కారం చల్లడం
నోళ్లను అపవిత్రం చేయడం !!

ఆత్యాచారాలు చేసి
పశువుల్లా నిర్భందించడం
పోరాట పటిమను అణిచేందుకు
నరకాన్ని కళ్లముందు దించడం !

ఖమ్మం తాలుక నేరడగ్రామంపై
నరహంతకుల నీచ చరిత్ర సిగ్గు చేటు
మనషుల మానాల సంధుల్లో
తొండల నేసి రక్తాన్ని తీయడం !!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1799**

* * *